# హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు

## అసిస్టెంట్ (ఫినాన్స్ & అకౌంట్స్) పేపర్ - II (కామర్స్)

# మోడల్ పేపర్

**సమయం: 150 నిమిషాలు** **మొత్తం మార్కులు: 150**

**1.** కిందివాటిలో బుక్-కీపింగ్‌లో ఇమిడి ఉండే అంశాలు ఏవి?

1) చిట్టాపద్దు రాయడం. 2) ఆవర్జాలో నమోదు చేయడం.

3) ఖాతాల నిల్వ తేల్చడం. 4) అంకణాను తయారు చేయడం.

ఎ) 1 మాత్రమే బి) 2, 3 సి) 1, 2, 3 డి) అన్నీ

**2.** చిట్టాలో డెబిట్, క్రెడిట్ వరుసలను అమల్లోకి తెచ్చింది ఎవరు?

ఎ) ఎడ్వర్డ్ జోన్స్ బి) లుకాపాసియోలి

సి) జేమ్స్ పీల్ డి) హగ్ ఓల్డ్‌కాసిల్

**3.** వ్యాపార వ్యవహారాలను పుస్తకాల్లో నమోదు చేసేటప్పుడు సంస్థ బహుకాలం, రద్దు చేసేవరకు కొనసాగుతుందని కింది ఏ భావన తెలుపుతుంది?

ఎ) వ్యాపార అస్థిత్వ బి) గతిశీల సంస్థ సి) అకౌంటింగ్ కాల డి) వ్యయ

**4.** 'చెల్లించాల్సిన జీతాలు' అనే అంశం ఏ రకమైన ఖాతా కిందికి వస్తుంది?

ఎ) నామమాత్రపు బి) వాస్తవిక సి) వ్యక్తిగత డి) అన్నీ

**5.** కిందివాటిలో మలిపద్దు పుస్తకం అని దేన్ని పిలుస్తారు?

ఎ) చిట్టా బి) ఆవర్జా సి) అంకణా డి) ఏదీకాదు

**6.** ఒక సంస్థకు సంబంధించిన భూమి, భవనాలు రూ. 60,000; ఫర్నీచర్ రూ. 50,000; యంత్రాలు రూ. 10,000; నగదు రూ. 30,000; రుణదాతలు రూ. 20,000; చెల్లింపు బిల్లులు రూ. 30,000. అయితే సంస్థ మూలధనం ఎంత?

ఎ) రూ. 80,000 బి) రూ. 1,50,000 సి) రూ. 1,00,000 డి) రూ. 50,000

**7.** కింది ఏ వ్యవహారానికి మూడు వరుసల నగదు పుస్తకంలో ఎదురు పద్దు రాయకూడదు?

ఎ) బ్యాంకులో నగదును జమచేసినప్పుడు

బి) సొంతవాడకానికి బ్యాంకు నుంచి నగదు తీసుకున్నప్పుడు

సి) ఆఫీసు అవసరాలకు బ్యాంకు నుంచి నగదు తీసుకున్నప్పుడు

డి) బ్యాంకులో ఖాతాను ప్రారంభించినప్పుడు

www.eenadupratibha.net

**8.** నగదు పుస్తకం ప్రకారం బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్ నిల్వ రూ. 10,000; పాస్‌బుక్‌లో మాత్రమే డెబిట్ చేసిన బ్యాంకు ఛార్జీలు రూ. 500; ఖతాదారుడు నేరుగా బ్యాంకులో జమచేసిన నగదు రూ. 2,000. అయితే పాస్‌బుక్ ప్రకారం ఓవర్ డ్రాఫ్ట్ నిల్వ ఎంత?

ఎ) రూ. 12,500 బి) రూ. 10,500 సి) రూ. 8,500 డి) రూ. 7,500

**9.** ఒక వ్యవహారానికి సంబంధించిన అంకెను మొదట్లోనే తప్పుగా సహాయక చిట్టాలో నమోదు చేయడాన్ని ఏ రకమైన దోషం అంటారు?

ఎ) అకార్యకరణ దోషం బి) ఆకృత దోషం సి) సిద్ధాంత దోషం డి) సరిపెట్టే దోషం

**10.** 'ముందుగా వచ్చిన ఆదాయం' అనే అంశాన్ని అంకణాలో ఏ వైపున నమోదు చేయాలి?

ఎ) డెబిట్ నిల్వలవైపు బి) క్రెడిట్ నిల్వలవైపు సి) నమోదు చేయకూడదు డి) ఏదీకాదు

**11.** ప్రారంభ సరుకు రూ. 30,000; కొనుగోళ్లు రూ. 1,20,000; ప్రత్యక్ష ఖర్చులు రూ. 35,000; ముగింపు సరుకు రూ. 40,000. అయితే 'అమ్మిన సరుకుల వ్యయం' ఎంత?

ఎ) రూ. 1,50,000 బి) రూ. 1,85,000 సి) రూ. 1,45,000 డి) ఏదీకాదు

**12.** ఒక ఆస్తిని రూ. 60,000 లకు కొన్నారు. తరుగుదలను స్థిర వాయిదాల పద్ధతి ప్రకారం ఏర్పాటు చేయాలి. ఆస్తి అంచనావేసిన జీవితకాలం 10 సంవత్సరాలు. అంచనా వేసిన అవశేషపు విలువ రూ. 12,000. అయితే తరుగుదల రేటు ఎంత శాతం?

ఎ) 10% బి) 8% సి) 12% డి)15%

**13.** అభివృద్ధిచేసిన సాంకేతిక పరిజ్ఞానం, నవకల్పనల మూలంగా వాడుకలో ఉన్న ఆస్తులు పాతబడిపోవడం లేదా పనికిరాకుండా పోవడాన్ని ఏమంటారు?

ఎ) అరిగిపోవడం బి) లుప్తత సి) కాలగమనం డి) రద్దులు

**14.** రహస్య రిజర్వులను సృష్టించడానికి కిందివాటిలో సరైన మార్గం ఏది?

ఎ) స్థిరాస్తులపై అధికంగా తరుగుదలను ఏర్పాటు చేయడం

బి) ప్రస్తుత ఆస్తులను తక్కువగా విలువ కట్టడం

సి) అప్పులను అధిక విలువతో చూపడం

డి) అన్నీ

**15.** ఒంటి పద్దు విధానంలో కింది ఏయే ఖాతాలను మాత్రమే తయారు చేస్తారు?

ఎ) వ్యక్తిగత బి) వాస్తవిక సి) నామమాత్రపు డి) అన్నీ

**16.** ఒక సంస్థ ప్రారంభ మూలధనం రూ. 50,000; ఆ సంవత్సరంలో సొంతవాడకాలు రూ. 8,000; ముగింపు మూలధనం రూ. 60,000; ఆ సంవత్సరంలోనే తెచ్చిన అదనపు మూలధనం రూ. 4,000. అయితే లాభం ఎంత?

ఎ) రూ. 7,000 బి) రూ. 14,000 సి) రూ. 10,000 డి) రూ. 5,000

**17.** కింది ఏ పద్ధతిలో ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు అమ్మకందారుడికి ఉండదు?

ఎ) వాయిదా కొనుగోలు పద్ధతి  బి) అద్దె కొనుగోలు పద్ధతి

సి) ఎ, బి  డి) ఏదీకాదు

**18.** 1-1-2005న మహేష్ ఒక యంత్రాన్ని అద్దె కొనుగోలు పద్ధతిపై కొన్నాడు. యంత్రం నగదు ధర రూ. 30,000. ఒప్పందపు తేదీన రూ. 6,000 చెల్లించి, మిగిలింది నాలుగు వాయిదాల్లో వాయిదాకు రూ. 6,000 చొప్పున చెల్లించాలి. వడ్డీరేటు 5%. అయితే 31-12-2005న చెల్లించాల్సిన వాయిదా మొత్తం (అసలు + వడ్డీ) ఎంత?

ఎ) రూ. 8,200  బి) రూ. 6,000  సి) రూ. 7,200  డి) ఏదీకాదు

**19.** కిందివాటిలో వ్యాపారేతర సంస్థ కానిది ఏది?

ఎ) విద్యాలయాలు  బి) భాగస్వామ్య సంస్థలు

సి) క్రీడా సంఘాలు  డి) గ్రంథాలయాలు

**20.** ఆదాయ-వ్యయాల ఖాతా ఏ రకమైన ఖాతా?

ఎ) నామమాత్రపు  బి) వాస్తవిక  సి) వ్యక్తిగత  డి) ఏదీకాదు

**21.** ఒక వ్యాపారేతర సంస్థలో 2012లో వసూలైన చందాలు రూ. 10,000. 31-12-2012న రావలసిన చందాలు రూ. 2,000; 31-12-2012న ముందుగా వచ్చిన చందాలు రూ. 1,000; 31-12-2011న రావలసిని చందాలు రూ. 500 ప్రస్తుత సంవత్సర చందాల్లో కలిసి ఉన్నట్లయితే 31-12-2012న ఆదాయ-వ్యయాల ఖాతాలో చూపాల్సిన చందాల మొత్తం ఎంత?

ఎ) రూ. 11,000  బి) రూ. 10,500  సి) రూ. 12,000  డి) ఏదీకాదు

**22.** రుణగ్రస్తుల పద్ధతిలో హెడ్డాఫీసు ప్రతి బ్రాంచ్‌కు ఒక ప్రత్యేక ఖాతాను తయారు చేస్తుంది. ఈ బ్రాంచ్ ఖాతా ఏరకమైంది?

ఎ) వాస్తవిక  బి) వ్యక్తిగత  సి) నామమాత్రపు  డి) ఏదీకాదు

**23.** విభాగీకృత ఖాతాల్లో 'శక్తి' (power) ను కింది దేని ఆధారంగా విభాగాల మధ్య పంపిణీ చేయవచ్చు?

ఎ) ఆక్రమించిన స్థలం  బి) హార్స్ పవర్  సి) శ్రామికుల సంఖ్య  డి) ఆస్తి విలువ

**24.** బ్యాంకు ఆస్తి-అప్పుల పట్టీలోని మొత్తం షెడ్యూళ్ల సంఖ్య ఎంత?

ఎ) 12  బి) 16  సి) 10  డి) 5

**25.** కిందివాటిని జతపరచి సరైన సమాధానాన్ని గుర్తించండి.

1) మూలధనం  A) షెడ్యూల్ - 8

2) పెట్టుబడులు  B) షెడ్యూల్ - 14

3) ఖర్చయిన వడ్డీ  C) షెడ్యూల్ - 1

4) ఇతర ఆదాయాలు  D) షెడ్యూల్ - 15

ఎ) 1-C, 2-A, 3-B, 4-D  బి) 1-C, 2-A, 3-D, 4-B

సి) 1-A, 2-C, 3-D, 4-B  డి) ఏదీకాదు

**26.** ఎన్‌పీఏ (NPA) ను విస్తరించండి.

ఎ) Non-Perfect Assets
బి) Net-Performing Assets
సి) Non-Performing Assets
డి) అన్నీ

**27.** భాగస్థుల మధ్య ప్రత్యేక ఒప్పందం ఏదీ లేనప్పుడు కిందివాటిలో సరైంది ఏది?

ఎ) లాభనష్టాలను సమానంగా పంచుకోవాలి
బి) భాగస్థుల మూలధనాలపై వడ్డీని లెక్కించకూడదు
సి) భాగస్థుడు సంస్థకు ఇచ్చిన రుణంపై 6% వడ్డీ కట్టాలి
డి) అన్నీ

**28.** భాగస్థులు సొంతవాడకాలను ఒకే మొత్తంగా ప్రతినెలా ప్రారంభంలో తీసుకున్నట్లయితే మొత్తం సొంత వాడకాలపై ఎన్ని నెలలకు వడ్డీని లెక్కించాలి?

ఎ) $5\frac{1}{2}$ నెలలకు
బి) $6\frac{1}{2}$ నెలలకు
సి) 6 నెలలకు
డి) ఏదీకాదు

**29.** A, B లు లాభనష్టాలను 3 : 2 నిష్పత్తిలో పంచుకుంటున్నారు. వారు C ని $\frac{1}{5}$ వ వంతు వాటాకు నూతన భాగస్థుడిగా చేర్చుకున్నారు. వారి నూతన లాభనష్టాల నిష్పత్తి ఎంత?

ఎ) 12 : 8 : 5
బి) 12 : 6 : 5
సి) 8 : 12 : 5
డి) ఏదీకాదు

**30.** దివాలా తీసిన భాగస్థుడి మూలధన ఖాతాలోని డెబిట్ నిల్వను మిగిలిన భాగస్థులు తమ మూలధన నిష్పత్తిలోనే పంచుకోవాలని ఏ ప్రముఖ కేసులో తీర్పును ఇచ్చారు?

ఎ) గార్నర్ Vs విల్‌కిన్స్
బి) గార్నర్ Vs ముర్రే
సి) ముర్రే Vs విల్‌కిన్స్
డి) అన్నీ

**31.** పరిమిత రుణబాధ్యత భాగస్వామ్యం (Limited Liability Partnership) లో గరిష్ఠ సభ్యుల సంఖ్య ఎంత?

ఎ) 20
బి) 10
సి) 50
డి) పరిమితిలేదు

**32.** కిందివాటిని జీవిత బీమా కంపెనీకి సంబంధించిన షెడ్యూల్స్‌ను జతపరచి, సరైన సమాధానాన్ని గుర్తించండి.

| | |
|---|---|
| 1) కమిషన్ ఖర్చు | A) షెడ్యూల్-8 |
| 2) రిజర్వులు, మిగుళ్లు | B) షెడ్యూల్-11 |
| 3) పెట్టుబడులు | C) షెడ్యూల్-2 |
| 4) చేతిలోనగదు & బ్యాంకు నిల్వ | D) షెడ్యూల్-6 |

ఎ) 1-C, 2-D, 3-A, 4-B
బి) 1-C, 2-D, 3-B, 4-A
సి) 1-D, 2-C, 3-A, 4-B
డి) ఏదీకాదు

**33.** ఇటీవల బీమారంగంలో ఎఫ్‌డీఐల పరిమితిని ఎంత శాతానికి పెంచారు?

ఎ) 26% బి) 49% సి) 74% డి) 100%

**34.** ప్రస్తుత ఐఆర్‌డీఏ ఛైర్మన్ ఎవరు?

ఎ) జె. హరినారాయణ్ బి) సి. ఎస్. రావు సి) టి. ఎస్. విజయన్ డి) ఎవరూకాదు

**35.** భారతదేశంలో 'అకౌంటింగ్ ప్రమాణాల బోర్డు'ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

ఎ) 1987, ఏప్రిల్ 21 బి) 1977, ఏప్రిల్ 21

సి) 1977, మే 21 డి) 1987, మే 21

**36.** కింది అకౌంటింగ్ ప్రమాణాలను వాటి సంఖ్యతో జతపరచి సరైన సమాధానాన్ని గుర్తించండి.

1) ఇన్వెంటరీల మూల్యాంకనం A) AS - 6

2) తరుగుదల ఖాతాలు B) AS - 20

3) సంయోగాల అకౌంటింగ్ C) AS - 2

4) ఒక్కో వాటాపై ఆర్జనలు D) AS - 14

ఎ) 1-C, 2-A, 3-D, 4-B బి) 1-C, 2-A, 3-B, 4-D

సి) 1-A, 2-C, 3-D, 4-B డి) ఏదీకాదు

**37.** ఒక సంస్థ 5 సంవత్సరాల లాభాలు వరుసగా రూ. 15,000, రూ. 8,000; రూ. 14,000 రూ. 10,000; రూ. 6,000. గత అయిదేళ్ల సగటు లాభాల్లో 3 సంవత్సరాల కొనుగోలును గుడ్‌విల్‌గా లెక్కిస్తే, గుడ్ విల్ విలువ ఎంత?

ఎ) రూ. 21,800 బి) రూ. 25,800 సి) రూ. 31,800 డి) ఏదీకాదు

**38.** ఒక కంపెనీ ఆశించిన ఆర్జన రేటు 18%. ఇలాంటి కంపెనీల్లో ఆర్జించే సాధారణ రాబడిరేటు 15%. ఒక్కో ఈక్విటీ వాటా చెల్లింపు విలువ రూ. 100. అయితే రాబడి పద్ధతిలో ఒక్కో వాటా విలువ ఎంత?

ఎ) రూ. 120 బి) రూ. 100 సి) రూ. 150 డి) రూ. 135

**39.** కంపెనీ వాటాల పిలుపుల్లో బకాయిల సొమ్ముపై ఎంతశాతం వరకు వడ్డీని వసూలు చేయవచ్చు?

ఎ) 6% బి) 5% సి) 3% డి) 7%

**40.** డిబెంచర్లను డిస్కౌంట్‌పై జారీ చేయడం వల్ల వచ్చిన నష్టాన్ని మూలధనీకరించి ఆస్తి-అప్పుల పట్టీలో ఏ వైపు చూపాలి?

ఎ) అప్పుల వైపు బి) ఆస్తుల వైపు సి) రెండు వైపుల డి) ఏదీకాదు

**41.** ప్రారంభ ముడిసరుకు రూ. 30,000; కొనుగోలు చేసిన ముడిసరుకు రూ. 80,000; ప్రారంభ తయారైన సరుకు రూ. 40,000; ముగింపు ముడిసరుకు రూ. 20,000; ముగింపు తయారైన సరుకు రూ. 20,000. అయితే వినియోగించిన ముడిసరుకు వ్యయం ఎంత?

ఎ) రూ. 1,10,000 బి) రూ. 1,30,000 సి) రూ. 90,000 డి) ఏదీకాదు

**42.** ఒక కంపెనీ చెల్లింపు జరిగిన వాటా మూలధనంలో 12.5 శాతానికి మించి 15 శాతానికి మించకుండా డివిడెండును ప్రకటించినప్పుడు, ప్రస్తుత సంవత్సర లాభాల్లో ఎంతశాతం మేరకు రిజర్వులకు మళ్లించాలి?

ఎ) 2.5% బి) 5% సి) 7.5% డి) 10%

**43.** బోనస్ వాటాలను జారీ చేయడానికి డైరెక్టర్ల బోర్డు అనుమతించిన ఎన్ని నెలలోపు ఈ ప్రతిపాదనను ఆచరణలో పెట్టాలి?

ఎ) 1 బి) 3 సి) 6 డి) 12

**44.** కింది రిజర్వుల్లో బోనస్ వాటాల జారీకి వినియోగించకూడని రిజర్వు ఏది?

ఎ) సాధారణ రిజర్వు బి) లాభనష్టాల ఖాతానిల్వ

సి) మూలధన రిజర్వు డి) ఆస్తుల పునర్మూల్యాంకన రిజర్వు

**45.** ఒక కంపెనీ నమోదు తర్వాత ఆర్జించిన లాభాన్ని ఏ రకమైన లాభం అంటారు?

ఎ) మూలధన బి) రాబడి సి) ఎ, బి డి) ఏదీకాదు

**46.** 'Y' కంపెనీ లిమిటెడ్‌ను పరిసమాప్తి చేసి, దాని వ్యాపారాన్ని కొనసాగుతున్న 'X' కంపెనీ లిమిటెడ్ కొనుగోలు చేయడాన్ని ఏమంటారు?

ఎ) సంలీనం బి) సంయోగం సి) అంతర్గత పునర్నిర్మాణం డి) ఏదీకాదు

**47.** 'సంయోగాల అకౌంటింగ్'ను గురించి తెలియజేసే భారత అకౌంటింగ్ ప్రమాణం ఏది?

ఎ) AS - 6 బి) AS - 26 సి) AS - 14 డి) AS - 19

**48.** ఒక కంపెనీ తన వాటాదారులకు రూ. 30,000 మధ్యకాలిక డివిడెండు, రూ. 40,000 తుది డివిడెండును చెల్లించింది. అయితే వీటిపై చెల్లించాల్సిన కార్పొరేట్ డివిడెండు పన్ను (సీడీటీ) ఎంత?

ఎ) రూ. 5,099 బి) రూ. 11,897 సి) రూ. 6,798 డి) ఏదీకాదు

**49.** బిస్కట్ల తయారీకి ఉపయోగించే కాస్టింగ్ పద్ధతి ఏది?

ఎ) బ్యాచ్ బి) ఆపరేటింగ్ సి) యూనిట్ డి) బహుళ

**50.** ప్రత్యక్ష మెటీరియల్ రూ. 10,000; ప్రత్యక్ష వేతనాలు రూ. 7,000; ఫ్యాక్టరీ ఖర్చులు రూ. 3,000; పరిపాలనా ఖర్చులు రూ. 1,600; అమ్మకం ఖర్చులు రూ. 2,000. అయితే ఉత్పత్తి వ్యయం ఎంత?

ఎ) రూ. 23,600 బి) రూ. 20,000 సి) రూ. 21,600 డి) ఏదీకాదు

**51.** కిందివాటిలో ఓవర్ హెడ్ ఖర్చుకానిది ఏది?

ఎ) పరోక్ష మెటీరియల్స్ బి) పరోక్ష శ్రమ

సి) ఇతర పరోక్ష ఖర్చులు డి) ప్రత్యక్ష ఖర్చులు

**52.** ఒక సంస్థ ఉత్పత్తి చేసిన మొత్తం వస్తువుల వ్యయం రూ. 80,000. అమ్మకాలపై 15% చొప్పున లాభం వచ్చింది. అయితే వచ్చిన లాభం ఎంత?

ఎ) రూ. 4,118 బి) రూ. 12,000 సి) రూ. 6,000 డి) రూ. 10,000

**53.** మెటీరియల్ సాధారణ వినియోగం వారానికి 100 యూనిట్లు; కనిష్ఠ వినియోగం వారానికి 50 యూనిట్లు; గరిష్ఠ వినియోగం వారానికి 150 యూనిట్లు; రీ-ఆర్డర్ పరిమాణం 300 యూనిట్లు; రీ-ఆర్డర్‌కాలం 4 నుంచి 6 వారాలు. అయితే గరిష్ఠ స్థాయి నిల్వ ఎంత?

ఎ) 1100 యూనిట్లు బి) 1000 యూనిట్లు సి) 900 యూనిట్లు డి) ఏదీకాదు

**54.** 'బేక్ స్టాక్ పద్ధతి' కింది ఏయే పరిశ్రమల్లో మెటీరియల్ జారీకి అనుకూలంగా ఉంటుంది?

ఎ) చమురుశుద్ధి బి) తోళ్ల సి) ఎ, బి డి) ఏదీకాదు

**55.** మెట్రిక్ భేదాత్మక పీస్‌రేటు పద్ధతిలో ఎన్నిరకాలు పీసురేట్లు ఉన్నాయి?

ఎ) ఒకటి బి) రెండు సి) మూడు డి) ఏదీకాదు

**56.** జాబ్ కాస్టింగ్ పద్ధతిని కింది ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ఎ) ప్రింటింగ్ ప్రెస్ బి) పేపర్ మిల్

సి) రవాణా కంపెనీలు డి) మందుల తయారీ సంస్థ

**57.** ఒక కాంట్రాక్టు మొత్తంలో ధృవీకరించిన పని విలువ $\frac{1}{2}$ వ వంతు లేదా అంతకుమించినప్పుడు లాభనష్టాల ఖాతాకు ఎంత లాభం మళ్లించాలి?

ఎ) భావిత లాభంలో $\frac{1}{3}$ వ వంతు బి) భావిత లాభంలో $\frac{2}{3}$ వ వంతు

సి) లాభనష్టాల ఖాతాకు మళ్లించకూడదు డి) ఏదీకాదు

**58.** ఒక సంస్థకు సంబంధించిన అమ్మకాల టర్నోవర్, లాభం రెండు సంవత్సరాల్లో కింది విధంగా ఉన్నాయి.

| సంవత్సరం | అమ్మకాలు(రూ.ల్లో) | లాభం (రూ.ల్లో) |
|---|---|---|
| 2013 | 1,30,000 | 15,000 |
| 2014 | 1,50,000 | 20,000 |

అయితే P/V రేషియో ఎంత?

ఎ) 15% బి) 20% సి) 25% డి) ఏదీకాదు

**59.** శూన్యాధార బడ్జెటింగ్ (Zero Based Budgeting) ను తొలిసారిగా ఉపయోగించిన అమెరికా మాజీ అధ్యక్షుడు ఎవరు?

ఎ) బిల్ క్లింటన్ బి) జిమ్మీకార్టర్ సి) జార్జ్‌బుష్ డి) ఎవరూకాదు

**60.** సంకుచిత దృక్పథంలో (Narrow sense) 'ఫండ్స్' అనే పదానికి అర్థం ఏమిటి?

ఎ) నగదు బి) చరమూలధనం సి) స్థిరాస్తులు డి) అన్నీ

**61.** ఒక కంపెనీ రుణగ్రస్తులు రూ. 14,000; చేతిలోనగదు రూ. 12,000; సరుకు రూ. 34,000; బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్ రూ. 14,000; రుణదాతలు రూ. 26,000; యంత్రాలు రూ. 50,000. అయితే ప్రస్తుత నిష్పత్తి ఎంత?

ఎ) 3 : 1 బి) 2 : 1 సి) 1.5 : 1 డి) ఏదీకాదు

**62.** కిందివాటిలో నిష్పత్తి విశ్లేషణ ఉపయోగాలు ఏవి?

ఎ) ఆర్థికస్థితి విశ్లేషణకు
బి) అకౌంటింగ్ అంకెలను సూక్ష్మీకరించడానికి
సి) భవిష్యత్తు అంచనాలను
డి) అన్నీ

**63.** స్టాటిస్టిక్స్ అనే పదం కింది ఏ భాషాపదాల నుంచి ఉద్భవించింది?

ఎ) స్టాటస్ అనే లాటిన్ పదం
బి) స్టాటిస్టికా అనే ఇటాలియన్ పదం
సి) స్టాటిస్టీ అనే జర్మన్ పదం
డి) అన్నీ

**64.** కిందివాటిలో ద్వితీయ దత్తాంశానికి మూలం కానిది ఏది?

ఎ) అంతర్జాతీయ సంస్థల అధికారిక ప్రచురణలు
బి) పరోక్ష మౌఖిక శోధన
సి) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారిక ప్రచురణలు
డి) వివిధ ఆర్థిక సంస్థలు ప్రచురించే వార్షిక నివేదికలు

**65.** ఒక కంపెనీ రెండు బ్రాంచ్‌లలో వరుసగా 100, 80 మంది ఉద్యోగస్థులున్నారు. రెండు బ్రాంచ్‌లు చెల్లించిన నెలసరి జీతాల సగటు వరుసగా రూ. 270, రూ. 230 అయితే కంపెనీ మొత్తం ఉద్యోగస్థుల నెలసరి జీతాల సగటు ఎంత?

ఎ) రూ. 252　బి) రూ. 272　సి) రూ. 232　డి) రూ. 300

**66.** ఒక శ్రేణిలోని అత్యధిక విలువ = 890, అత్యల్ప విలువ = 360. అయితే వ్యాప్తి గుణకం ఎంత?

ఎ) 0.524　బి) 0.424　సి) 0.624　డి) ఏదీకాదు

**67.** ఒక విభాజనంలో విచరణ గుణకం 32.5, అంకమధ్యమం 8.5 అయితే ప్రామాణిక విచలనం ఎంత?

ఎ) 4.76　బి) 5.76　సి) 2.76　డి) 3.76

**68.** బాహుళకం = 31.50, అంకమధ్యమం = 30.50, ప్రామాణిక విచలనం = 12.405, అయితే కార్ల్ పియర్సన్ వైషమ్య గుణకం ఎంత?

ఎ) -0.0806　బి) +0.0806　సి) -1.0806　డి) +1.0806

**69.** కిందివాటిలో సహసంబంధాన్ని అధ్యయనం చేసే పద్ధతి కానిది ఏది?

ఎ) వ్యాపన పటాల పద్ధతి
బి) కార్ల్ పియర్సన్ సహసంబంధ గుణకం
సి) విచరణ గుణకం
డి) సారూప్య విచలనాల గుణకం

**70.** కిందివాటిలో సంభావ్య దోషం (Probble Error) ను కనుక్కోవడానికి సరైన సూత్రం ఏది?

ఎ) $P.E = 0.4567 \dfrac{1-r^2}{\sqrt{N}}$
బి) $P.E = 0.6745 \dfrac{1-r^2}{\sqrt{N}}$
సి) $P.E = 0.5476 \dfrac{1-r^2}{\sqrt{N}}$
డి) ఏదీకాదు

**71.** byx = 0.7, bxy = 0.9. అయితే సహసంబంధ గుణకం ఎంత?

ఎ) 0.79 బి) 0.89 సి) 0.99 డి) 0.59

**72.** $\Sigma p_0q_0 = 1320; \Sigma p_0q_1 = 1250; \Sigma p_1q_0 = 1800; \Sigma p_1q_1 = 1780$. అయితే ఫిషర్స్ ఆదర్శ సూచీ సంఖ్య ఎంత?

ఎ) 159.35 బి) 129.35 సి) 139.35 డి) 149.35

**73.** పన్నుపై విధించే పన్నును ఏమంటారు?

ఎ) సెస్ బి) సర్‌చార్జ్ సి) సుంకం డి) ఆక్ట్రాయ్

**74.** కిందివాటిలో కేంద్ర ప్రభుత్వం విధించే పరోక్ష పన్నుకానిది ఏది?

ఎ) ఎక్సైజ్ సుంకం బి) కస్టమ్స్ సుంకం సి) సేవాపన్ను డి) వినోదపు పన్ను

**75.** 2015-16 పన్ను నిర్ధారణ సంవత్సరానికి సాధారణ పౌరుడైన ఒక అసెస్సీ (వయసు 56 ఏళ్లు) మొత్తం పన్ను విధించదగిన ఆదాయంలో ఎంత వరకు పన్ను మినహాయింపు ఉంటుంది?

ఎ) మొదటి రూ. 2,50,000 వరకు బి) మొదటి రూ. 3,00,000 వరకు

సి) మొదటి రూ. 5,00,000 వరకు డి) ఏదీకాదు

**76.** శాశ్వత ఖాతా సంఖ్య (Permanent Account Number) లో ఎన్ని అంకెలు ఉంటాయి?

ఎ) 5 బి) 10 సి) 7 డి) 15

**77.** 2015-16 పన్ను నిర్ధారణ సంవత్సరానికి గృహాస్తి నుంచి ఆదాయాన్ని లెక్కించేటప్పుడు సెక్షన్ 24(బి) ప్రకారం తగ్గింపు ఇచ్చే గృహ అప్పుపై వడ్డీ గరిష్ఠ పరిమితి ఎంత?

ఎ) రూ. 1,50,000 బి) రూ. 1,00,000 సి) రూ. 2,00,000 డి) ఏదీకాదు

**78.** భారతదేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు చెక్కు లేదా డ్రాఫ్ట్ ద్వారా ఇచ్చిన విరాళాన్ని ఆదాయపు పన్ను చట్టంలోని ఏ సెక్షన్ ప్రకారం తగ్గింపుగా ఇస్తారు?

ఎ) v/s 80 C బి) v/c 80 D సి) v/s 80 U డి) v/s 80 GGC

**79.** భారతదేశంలో తొలిసారిగా 'వ్యాట్'ను అమలు చేసిన రాష్ట్రం ఏది?

ఎ) హరియాణా బి) మహారాష్ట్ర సి) ఆంధ్రప్రదేశ్ డి) ఏదీకాదు

**80.** కేంద్ర ప్రభుత్వం 2015, నవంబరు 15 నుంచి విధిస్తున్న 'స్వచ్ఛ భారత్ సుంకం' ఎంత శాతం?

ఎ) 14.5% బి) 0.5% సి) 2.5% డి) 12.36%

**81.** 14వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను 32 శాతం నుంచి ఎంత శాతానికి పెంచారు?

ఎ) 35% బి) 38% సి) 42% డి) 50%

**82.** వ్యాట్ డీలర్లకు కేటాయించే 'TIN' పూర్తి పేరు ఏమిటి?

ఎ) Tax payer Identification Number బి) Tax Indent Number

సి) Transaction Identification Number డి) అన్నీ



www.eenadupratibha.net www.eenadupratibha.net

**83.** 'నర్సరీలను' కింది ఏ పరిశ్రమకు ఉదాహరణంగా చెప్పవచ్చు?

ఎ) ఉద్గ్రహణ బి) ప్రజనన సి) వస్తుతయారీ డి) సేవా

**84.** ఏ వర్తకాన్ని 'ఎంట్రీపో వర్తకం' అని పిలుస్తారు?

ఎ) దిగుమతి వర్తకం బి) ఎగుమతి వర్తకం సి) మారు వర్తకం డి) అన్నీ

**85.** 'పరిమిత రుణబాధ్యత చట్టాన్ని' (Limited Liability Partnership) ఎప్పుడు రూపొందించారు?

ఎ) 1932 బి) 1956 సి) 2005 డి) 2008

**86.** కింది ఏ భాగస్థుడిని 'డార్మెంట్ పార్టనర్' అని పిలుస్తారు?

ఎ) సక్రియ భాగస్థుడు బి) నిష్క్రియా భాగస్థుడు

సి) నామమాత్రపు భాగస్థుడు డి) భావిత భాగస్థుడు

**87.** అవిభక్త హిందూ కుటుంబ యజమానిని ఏమంటారు?

ఎ) కర్త బి) కర్మ సి) సభ్యుడు డి) ఏదీకాదు

**88.** ఒక పబ్లిక్ కంపెనీని ఏర్పాటుచేయడానికి ఉండాల్సిన కనీస సభ్యుల సంఖ్య ఎంత?

ఎ) 2 బి) 5 సి) 7 డి) 10

**89.** నిర్వహణ విధులను 'POSDCORB' అనే ఆంగ్ల అక్షర మాలికలో పొందుపరిచిన నిర్వహణవేత్త ఎవరు?

ఎ) హెన్రీ ఫెయాల్ బి) లూథర్ గల్లిక్ సి) ఎఫ్. డబ్ల్యూ. టేలర్ డి) ఎవరూకాదు

**90.** 'Administration Industrial at General' అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?

ఎ) లూథర్ గల్లిక్ బి) ఎఫ్. డబ్ల్యూ. టేలర్ సి) హెన్రీ ఫెయాల్ డి) వెబర్

**91.** ఎఫ్. డబ్ల్యూ. టేలర్ శాస్త్రీయ నిర్వహణ ప్రకారం ప్లానింగ్ విభాగానికి సంబంధించని ఫోర్‌మెన్ కింది వారిలో ఎవరు?

ఎ) రూట్ క్లర్క్ బి) ఇన్‌స్ట్రక్షన్ క్లర్క్ సి) టైమ్-కాస్ట్‌క్లర్క్ డి) స్పీడ్ బాస్

**92.** కిందివాటిలో ప్లానింగ్‌లో ఇమిడి ఉండే అంశాలు ఏవి?

ఎ) ముందుచూపు బి) నిర్ణయాలు తీసుకోవడం

సి) సమస్య పరిష్కారం డి) అన్నీ

**93.** ఆడమ్‌స్మిత్ సంపద నిర్వచనాన్ని సమర్థించిన ఆర్థికవేత్త ఎవరు?

ఎ) జె. బి. సే బి) కార్లైల్ సి) రస్కిన్ డి) అన్నీ

**94.** 'An Essay on the Nature and Significane of Economic Science' గ్రంథ రచయిత ఎవరు?

ఎ) మార్షల్ బి) రాబిన్స్ సి) ఆడమ్‌స్మిత్ డి) జె. ఎస్. మిల్

**95.** ఆదాయ డిమాండ్‌లో 'మేలు రకం వస్తువుల' డిమాండ్ రేఖ ఏ విధంగా ఉంటుంది?

ఎ) ఎడమ నుంచి కుడికి కిందికి వాలుతుంది బి) అతి పరావలయాకారంలో ఉంటుంది

సి) ఎడమ నుంచి కుడికి పైకి వెళుతుంది డి) ఏదీకాదు

www.eenadupratibha.net

**96.** సాపేక్ష వ్యాకోచత్వ డిమాండ్‌లో డిమాండ్ వ్యాకోచత్వం విలువ ఎంత?

ఎ) ep > 1 బి) ep < 1 సి) ep = ∝ డి) ep = 1

**97.** క్షీణ ప్రతిఫల సిద్ధాంతానికి తుది రూపాన్ని ఇచ్చిన ఆర్థికవేత్త ఎవరు?

ఎ) మాల్థస్ బి) మార్షల్ సి) రికార్డో డి) ఆడమ్‌స్మిత్

**98.** ఒకే వస్తువును వేర్వేరు మార్కెట్లోగానీ, వినియోగదారులకు వేర్వేరు ధరలకుగానీ అమ్మడాన్ని ఏమంటారు?

ఎ) సంపూర్ణ పోటీ మార్కెట్ బి) ఏకస్వామ్యం

సి) విచక్షణాత్మక ఏకస్వామ్యం డి) ఏదీకాదు

**99.** పరిమిత స్వామ్యంలో 'కింక్‌డ్ డిమాండ్ రేఖ నమూనా' (Kincked Demand curve model) ను గురించి ప్రస్తావించిన ఆర్థికవేత్త ఎవరు?

ఎ) పాల్‌స్వీజీ బి) చాంబర్లిన్ సి) పిగూ డి) ఎవరూకాదు

**100.** ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా జాతీయాదాయాన్ని లెక్కించడానికి సరైన సూత్రం ఏది?

ఎ) జాతీయాదాయం = మార్కెట్ ధరల్లో జాతీయాదాయం - పరోక్ష పన్నులు + సబ్సిడీలు

బి) జాతీయాదాయం = మార్కెట్ ధరల్లో జాతీయాదాయం + పరోక్ష పన్నులు - సబ్సిడీలు

సి) జాతీయాదాయం = మార్కెట్ ధరల్లో జాతీయాదాయం - పరోక్ష పన్నులు - సబ్సిడీలు

డి) ఏదీకాదు

**101.** ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

ఎ) వాషింగ్‌టన్ బి) జెనీవా సి) ఓస్లో డి) ఏదీకాదు

**102.** ద్రవ్యరాశిలోని మార్పుల వల్లే 'వ్యాపార చక్రాలు' ఏర్పడతాయని వాదించింది ఎవరు?

ఎ) పిగూ బి) కీన్స్ సి) హాట్రే డి) షుంపీటర్

**103.** భారత కాంట్రాక్టు చట్టం 1872లో ప్రస్తుతం ఎన్ని సెక్షన్లు ఉన్నాయి?

ఎ) 190 బి) 266 సి) 220 డి) 150

**104.** కిందివాటిలో ఏది సరైంది?

ఎ) Contract = Offer + Acceptance

బి) Contract = Offer + Acceptance + Obligation

సి) Contract = Acceptance + Obligation

డి) ఏదీకాదు

**105.** క్రమత్వాన్ని ఆధారంగా వర్గీకరించిన కాంట్రాక్టు రకాల్లో సరైనవి ఏవి?

ఎ) సక్రమమైన కాంట్రాక్టులు బి) చెల్లని ఒప్పందాలు

సి) చెల్లని కాంట్రాక్టులు డి) అన్నీ

**106.** Quid Pro Quo అంటే ఏమిటి?

ఎ) తిరిగి ఇచ్చేది　బి) తిరిగి తీసుకునేది　సి) ఎ, బి　డి) ఏదీకాదు

**107.** భారత కాంట్రాక్టు చట్టం ప్రకారం మైనర్ కాంట్రాక్టులు ఏ రకమైనవి?

ఎ) చెల్లే కాంట్రాక్టులు　బి) చెల్లని కాంట్రాక్టులు　సి) చెల్లకూడని కాంట్రాక్టులు　డి) అన్నీ

**108.** రంగనాయకమ్మ Vs ఆళ్వార్ చెట్టి అనే కేసు కిందివాటిలో దేనికి సంబంధించింది?

ఎ) బలప్రయోగం　బి) మోసం　సి) అసత్య నివేదన　డి) పొరపాటు

**109.** కిందివాటిలో యోగ్యతను బట్టి ఇవ్వాల్సి రావడానికి (Quantum Meruit) సంబంధించిన ప్రముఖ కేసు ఏది?

ఎ) రాబర్ట్స్ Vs గ్రే　బి) క్రేవిన్ ఎల్లీస్ Vs కేనన్స్ లిమిటెడ్

సి) ఛాపెల్ Vs కూపర్　డి) అన్నీ

**110.** వస్తు విక్రయ చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?

ఎ) 1872　బి) 1910　సి) 1930　డి) 1932

**111.** విదేశీ వ్యాపారంలో 'ఓడ వద్దకు సరుకులు అమ్మకందారుడి ఖర్చుతోనే పెట్టించడం' అని చేసుకునే కాంట్రాక్టును ఏమంటారు?

ఎ) ఎఫ్.ఎ.ఎస్.　బి) ఎఫ్.ఒ.బి.　సి) సి.ఐ.ఎఫ్.　డి) ఏదీకాదు

**112.** కేంద్ర వినియోగదారుల పరిరక్షణ మండలి కాల పరిమితి (సంవత్సరాల్లో) ఎంత?

ఎ) 2　బి) 3　సి) 5　డి) 7

**113.** వివాదంలోని వస్తుసేవల విలువ, కోరే పరిహారం మొత్తం రూ.20 లక్షలకు మించినప్పుడు ఆ ఫిర్యాదును కింది ఏ కమిషన్ విచారిస్తుంది?

ఎ) జిల్లా ఫోరం　బి) రాష్ట్ర కమిషన్　సి) జాతీయ కమిషన్　డి) ఏదీకాదు

**114.** కొత్తగా ఏర్పాటైన కంపెనీ నమోదు పత్రం పొందిన తర్వాత ఎన్ని నెలల్లోగా మొదటి సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి?

ఎ) 18　బి) 12　సి) 15　డి) ఏదీకాదు

**115.** పబ్లిక్ కంపెనీలో సమావేశానికి హాజరయ్యే వాటాదారుల సంఖ్య 1000 మందికి మించి 5000 మందికి తక్కువగా ఉన్నప్పుడు కోరమ్ ఎంత? (కంపెనీల చట్టం - 2013 ప్రకారం)

ఎ) 5 మంది　బి) 15 మంది　సి) 30 మంది　డి) ఏదీకాదు

**116.** కంపెనీ పరిసమాప్తికి లిక్విడేటర్‌ను నియమించిన లేదా పరిసమాప్తి ఉత్తర్వు జారీ అయిన తేదీ నుంచి ఎన్ని రోజుల్లోపు కంపెనీ 'వ్యవహారాల నివేదికను' అఫీషియల్ లిక్విడేటర్‌కు సమర్పించాలి?

ఎ) 30　బి) 15　సి) 21　డి) ఏదీకాదు

**117.** సమాచార సాంకేతిక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?

ఎ) 2000　బి) 2005　సి) 2010　డి) 2012

**118.** ఆడిట్ అనే పదం 'అడైర్' (Audire) అనే పదం నుంచి వచ్చింది. 'అడైర్' ఏ భాషాపదం?

ఎ) ఫ్రెంచ్ బి) లాటిన్ సి) ఇటలీ డి) ఏదీకాదు

**119.** ఆడిటింగ్ ఎప్పుడు ప్రారంభమవుతుంది?

ఎ) బుక్‌కీపింగ్ పని పూర్తయినప్పుడు

బి) ముగింపు సరుకు మూల్యాంకనం పూర్తయినప్పుడు

సి) అకౌంటింగ్ పని పూర్తయినప్పుడు

డి) అన్నీ

**120.** కింది 'ఆడిటింగ్, ఎస్యూరెన్స్ స్టాండర్డ్స్' (AAS) ను జతపరిచి, సరైన సమాధానాన్ని గుర్తించండి.

| | |
|---|---|
| 1) ఆడిట్ నిర్వహణ మూల సూత్రాలు | A) AAS-15 |
| 2) ఆడిట్ సాక్ష్యం | B) ASS-26 |
| 3) ఆడిట్ నమూనా | C) AAS-1 |
| 4) ఆడిట్ ఒప్పందంలోని అంశాలు | D) AAS-5 |

ఎ) 1-C, 2-D, 3-A, 4-B బి) 1-C, 2-D, 3-B, 4-A

సి) 1-D, 2-C, 3-A, 4-B డి) ఏదీకాదు

**121.** జాయింట్ స్టాక్ కంపెనీలకు సంబంధించిన ఆడిట్‌ను ఏ రకమైన ఆడిట్ అంటారు?

ఎ) ప్రభుత్వ ఆడిట్ బి) శాసనాత్మక ఆడిట్ సి) ప్రైవేటు ఆడిట్ డి) అన్నీ

**122.** ప్రస్తుత 'కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా' (కాగ్) ఎవరు?

ఎ) శశికాంత్ శర్మ బి) వినోద్‌రాయ్ సి) వి.ఎన్.కౌల్ డి) ఎవరూకాదు

**123.** 'ఆడిటర్ జాగరూక శ్వానమేగానీ జాగిలంకాదు' అని ఏ ప్రముఖ కేసులో పేర్కొన్నారు?

ఎ) లీలివర్ అండ్ జెన్నిస్ Vs గౌల్డ్ బి) రెక్స్ Vs హిండ్స్

సి) కింగ్‌స్టన్ కాటన్ మిల్స్ డి) ఏదీకాదు

**124.** ఆడిటర్ రాజీనామా చేయడం వల్ల ఏర్పడిన ఖాళీని ఎవరు భర్తీ చేస్తారు?

ఎ) సాధారణ సమావేశంలోని వాటాదారులు బి) డైరెక్టర్ల బోర్డు

సి) కేంద్ర ప్రభుత్వం డి) కంపెనీ లా బోర్డు

**125.** కిందివాటిలో ఏ చిట్టాను టెస్ట్‌చెక్ చేయకూడదు?

ఎ) కొనుగోలు చిట్టా బి) నగదు చిట్టా సి) అమ్మకాల చిట్టా డి) అన్నీ

**126.** పశుగణాలను (Live Stock) ను కింది ఏ పద్ధతి ద్వారా మూల్యాంకనం చేస్తారు?

ఎ) కొన్నధర ప్రకారం బి) మార్కెట్‌ధర ప్రకారం

సి) పునర్మూల్యాంకన పద్ధతి డి) అన్నీ

**127.** కంపెనీ ఆడిటర్ సాధారణంగా తన నివేదికను ఎవరికి సమర్పిస్తాడు?

ఎ) డైరెక్టర్లకు బి) వాటాదారులకు సి) కేంద్ర ప్రభుత్వానికి డి) అందరికీ

**128.** బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?

ఎ) 1949 బి) 1935 సి) 1956 డి) 2013

**129.** భారతీయ రిజర్వు బ్యాంకు పాలకవర్గం (గవర్నర్‌తో కలిపి) సభ్యుల సంఖ్య ఎంత?

ఎ) 10 బి) 30 సి) 20 డి) ఏదీకాదు

**130.** ప్రస్తుత శాసనాత్మక ద్రవ్యత్వ నిష్పత్తి (Statutory Liquidity Ratio - SLR) ఎంత?

ఎ) 21.5% బి) 15% సి) 25% డి) 35%

**131.** భారతదేశంలో ప్రభుత్వం ఆరు బ్యాంకులను ఎప్పుడు జాతీయం చేసింది?

ఎ) ఏప్రిల్ 1969 బి) ఏప్రిల్ 1980 సి) ఏప్రిల్ 1990 డి) ఏదీకాదు

**132.** భారత ప్రభుత్వం ఎవరి అధ్యక్షతన 'విత్త వ్యవస్థపై కమిటీ'ని 1991, ఆగస్టులో నియమించింది?

ఎ) ఎం. నరసింహం బి) సి. రంగరాజన్ సి) విజయ్ కేల్కర్ డి) వై. వి. రెడ్డి

**133.** నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్(NABARD)ను ఏ కమిటీ సూచనల ప్రకారం 1982, జులై 12న ఏర్పాటు చేశారు?

ఎ) ఎం. నరసింహం బి) క్రాఫికార్డ్ కమిటీ సి) సి. రంగరాజన్ డి) సరయ కమిటీ

**134.** ఒక ఖాతాదారుడికి ఒకే హోదాలో రెండు, మూడు ఖాతాలుంటే ప్రత్యేకంగా ఖాతాలను ఉంచాలనే ఒప్పందం ఉంటే తప్ప ఆ ఖాతాలను కలపడానికి బ్యాంకర్‌కు హక్కు ఉందని ఏ కేసులో తీర్పు ఇచ్చారు?

ఎ) క్లేటన్స్ బి) జోభింసన్ Vs స్విస్ బ్యాంక్ కార్పొరేషన్

సి) గార్నెట్ Vs మాక్వేరన్ డి) ఏదీకాదు

**135.** చెక్కు కాలపరిమితిని ఆరబీఐ ఆరు నెలల నుంచి మూడు నెలలకు తగ్గించింది. అయితే ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

ఎ) 2012, ఏప్రిల్ 1 బి) 2013, ఏప్రిల్ 1 సి) 2014, ఏప్రిల్ 1 డి) ఏదీకాదు

**136.** MMMF ను విస్తరించండి.

ఎ) Money Maker Mutual Fund బి) Money Market Mutual Fund

సి) Mutual Market Money Fund డి) అన్నీ

**137.** బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ఎప్పుడు ఏర్పడింది?

ఎ) 1915 బి) 1975 సి) 1875 డి) ఏదీకాదు

**138.** ప్రైవేటు రంగ బ్యాంకుల్లో ఎఫ్‌డీఐ పరిమితి ఎంత?

ఎ) 74% బి) 49% సి) 26% డి) 100%

**139.** Insurance Regulatory and Development Authority Act ను ఎప్పుడు రూపొందించారు?

ఎ) 1989 బి) 1999 సి) 2001 డి) 2009

**140.** సాధారణ బీమాను ఎప్పుడు జాతీయం చేశారు?

ఎ) 1972 బి) 1956 సి) 1938 డి) 2000

**141.** ప్రధానమంత్రి 'MUDRA' బ్యాంకును 2015, ఏప్రిల్ 8న ప్రారంభించారు. అయితే 'MUDRA' పూర్తి పేరు ఏమిటి?

ఎ) Micro Units Development and Refinance Agency

బి) Micro Units Development and Re-Organisation Agency

సి) Mini Units Development and Regulation Agency

డి) అన్నీ

**142.** కంప్యూటర్ పితామహుడు అని ఎవరిని పిలుస్తారు?

ఎ) బ్లైస్ పాస్కల్ బి) చార్లెస్ బబేజ్ సి) విలియం ఆథర్డ్ డి) అందరూ

**143.** ASCCI పూర్తిపేరు ఏమిటి?

ఎ) American Standard Code for Information Interchange

బి) African Standard Code for Information Interchange

సి) American Standard Code for Intimation Interchange

డి) అన్నీ

**144.** ఈ-మెయిల్ పితామహుడు ఎవరు?

ఎ) చార్లెస్ బాబేజ్ బి) రేటామ్ లిన్సన్

సి) విలియం ఆథర్డ్ డి) ఎవరూకాదు

**145.** M.S.Word ను ఉపయోగిస్తున్నప్పుడు సమాచారంలో తప్పులను తొలగించడానికి లేదా వ్యాకరణ దోషాలను సరి చేసుకోవడానికి ఎంత నెంబరున్న ప్రత్యేక కీని ప్రెస్ చేయాలి?

ఎ) F3 బి) F5 సి) F7 డి) F8

**146.** M.S. Excel స్ప్రెడ్ షీట్‌లోని మొత్తం రోస్ (Rows) సంఖ్య ఎంత?

ఎ) 65,536 బి) 63,536 సి) 60,536 డి) ఏదీకాదు

**147.** World Wide Web (WWW) పితామహుడు ఎవరు?

ఎ) రేటామ్ లిన్సన్ బి) టెమ్ బెర్నర్స్‌లీ సి) చార్లెస్ బాబేజ్ డి) ఎవరూకాదు

**148.** HTML ను విస్తరించండి.

ఎ) Hyper Text Markup Language బి) Hyper Text Makeup Language

సి) Hyper Test Markup Language డి) ఏదీకాదు

**149.** Quikr.com అందించే బిజినెస్ ఏ రకమైన ఈ కామర్స్ బిజినెస్?

ఎ) B 2 B    బి) B 2 C    సి) C 2 C    డి) ఏదీకాదు

**150.** URLను విస్తరించండి.

ఎ) Uniform Resource Locator    బి) Universal Resource Locator

సి) Uniform Random Locator    డి) అన్నీ

**జవాబులు**

1-సి; 2-ఎ; 3-బి; 4-సి; 5-బి; 6-సి; 7-బి; 8-సి; 9-ఎ; 10-బి; 11-సి; 12-ఎ; 13-బి; 14-డి; 15-ఎ; 16-బి; 17-ఎ; 18-సి; 19-బి; 20-ఎ; 21-బి; 22-సి; 23-బి; 24-ఎ; 25-బి; 26-సి; 27-డి; 28-బి; 29-ఎ; 30-బి; 31-డి; 32-ఎ; 33-బి; 34-సి; 35-బి; 36-ఎ; 37-సి; 38-ఎ; 39-బి; 40-బి; 41-సి; 42-బి; 43-సి; 44-డి; 45-బి; 46-ఎ; 47-సి; 48-బి; 49-ఎ; 50-సి; 51-డి; 52-ఎ; 53-బి; 54-సి; 55-సి; 56-ఎ; 57-బి; 58-సి; 59-బి; 60-ఎ; 61-సి; 62-డి; 63-డి; 64-బి; 65-ఎ; 66-బి; 67-సి; 68-ఎ; 69-సి; 70-బి; 71-ఎ; 72-సి; 73-బి; 74-డి; 75-ఎ; 76-బి; 77-సి; 78-డి; 79-ఎ; 80-బి; 81-సి; 82-ఎ; 83-బి; 84-సి; 85-డి; 86-బి; 87-ఎ; 88-సి; 89-బి; 90-సి; 91-డి; 92-డి; 93-ఎ; 94-బి; 95-సి; 96-ఎ; 97-బి; 98-సి; 99-ఎ; 100-ఎ; 101-బి; 102-సి; 103-ఎ; 104-బి; 105-డి; 106-ఎ; 107-బి; 108-ఎ; 109-బి; 110-సి; 111-ఎ; 112-బి; 113-సి; 114-ఎ; 115-బి; 116-సి; 117-ఎ; 118-బి; 119-సి; 120-ఎ; 121-బి; 122-ఎ; 123-సి; 124-ఎ; 125-బి; 126-సి; 127-బి; 128-ఎ; 129-సి; 130-ఎ; 131-బి; 132-ఎ; 133-బి; 134-సి; 135-ఎ; 136-బి; 137-సి; 138-ఎ; 139-బి; 140-ఎ; 141-ఎ; 142-బి; 143-ఎ; 144-బి; 145-సి; 146-ఎ; 147-బి; 148-ఎ; 149-సి; 150-ఎ.

ఈ ప్రశ్నపత్రాన్ని రూపొందించింది **డాక్టర్ ఎం.మల్లారెడ్డి** (కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్)

www.eenadupratibha.net